# కుంభరాశిఫలితములు

ధనిష్ఠ:3,4పా: శతభిషం:1,2,3,4పా
పూర్వాభాద్ర:1,2,3, పాదములు



| | | | | | |
|---|---|---|---|---|---|
| ఆదాయం | - | 11 | వ్యయం | - | 5 |
| రాజపూజ్యం | - | 5 | అవమానం | - | 6 |

వీరికి సెప్టెంబరు 12 వరకు గురుడు 8ట తామ్రమూర్తి. తదుపరి 9ట లోహ మూర్తి. శని వత్సరమంతయు 11ట సువర్ణమూర్తి, ఆగష్టు 17 వరకు రాహువు7ట, కేతువు 1ట లోహమూర్తులు తదుపరి రాహువు 6ట, కేతువు 12ట రజితమూర్తులు.

ఈ రాశివారికి గురుడు సంవత్సరాది నుండి సెప్టెంబరు 12 వరకు అష్టమంలోను తదుపరి వత్సరమంతయు భాగ్యంలోను సంచరించును. శని సంవత్సరాది నుండి జూన్ 19 వరకు లాభంలో తదుపరి 20 నుండి అక్టోబరు 25 వరకు వక్రించే రాజ్యస్థానములోను తదుపరి సంవత్సరాంతము వరకు లాభములో సంచరించును. రాహువు వత్సరాది నుండి ఆగష్టు 17 వరకు సప్తమంలో తదుపరి వత్సరమంతయు షష్ఠ స్థానములోను సంచరించును. కేతువు సంవత్సరాది నుండి ఆగష్టు 17 వరకు జన్మరాశిలోను తదుపరి వత్సరమంతయు వ్యయంలోను సంచరించును. ఈ రాశివారికి గురుడు అష్టమరాశి సంచార కాలములో ధన నష్టము, ఆరోగ్య భంగము, స్థానచలనమును, భాగ్యరాశి సంచారకాలములో ధనలాభం, పితృవర్గ మూలక సుఖమును కలిగించును. శని లాభస్థాన సంచార కాలములో ధనలాభమును, సకల కార్యసిద్ధిని కలిగించును. రాజ్యస్థాన సంచార కాలములో కార్య విఫలత్వమును, గౌరవ భంగమును కలిగించును. రాహువు సప్తమరాశి సంచార కాలములో సుఖములను, శత్రు నాశనమును కలిగించును. కేతువు జన్మరాశి సంచార కాలంలో భయమును, వ్యయరాశి సంచార కాలములో దుఃఖమును కలిగించును.

ఈ రాశివారికి గురు, శని, రాహు బలములుండుటచే సకల కార్యములందును విజయము పొందెదరు. వైద్యులు, న్యాయవాదులు, తమ వృత్తులయందు గౌరవము, లాభమును పొందెదరు. వ్యవసాయదారులకు రెండు పంటలు రాణించును. వ్యాపారులకు, ఫైనాన్స్, పాడిపరిశ్రమ, పౌల్ట్రీలు, వృత్తి, పనివారలకు సెప్టెంబరు 12 నుండి లాభములను పొందుదురు. అన్ని రంగములవారికి అనుకూల కాలము.

ఈ రాశివారికి అదృష్ట సంఖ్య **'8'.** 2,3,6,9 తేదీలు, సంఖ్యలు మంగళ, శుక్ర, సోమవారములు కలసిన మరింత మేలు కలుగును. గురుని అష్టమ రాశి సంచార కాలములో కలుగు దోష నివారణకు ఈశ్వరాభిషేకములు, ఈశ్వరస్తోత్ర పారాయణలు సలుపవలెను. శని రాజ్యస్థాన సంచార దోష నివారణకు మందపల్లిలో శివాభిషేకములు జరిపించి, ఈశ్వరదర్శనము చేయవలయును. కేతువు జన్మ, వ్యయరాశి సంచార జనిత దోష నివారణకు సుబ్రహ్మణ్య ఆరాధన, దుర్గాస్తోత్ర పారాయణ, మంగళ, శుక్రవార నియమములను పాటించవలయును.

telugucalendar.org

Copyrights to Gollapudi, TTD Relangi Tangirala - Sri Hemalambi Nama Samvatsaram 2017-2018 Rasi Phalalu. Read Disclaimer.